


# ఏయూ లుక్స్

తెలుగు వార పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్

ANDHRA UNIVERSITY
Accredited by NAAC With 'A' Grade
ISO 9001:2015 Certified

aulooks@andhrauniversity.edu.in
aulooks.vizag@gmail.com

ఫోన్ : 0891- 2844000

అగష్టు 14 - 20, 2022

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Chief Editor Prof. K.Samatha | Publisher : Prof. V.Krishna Mohan | సంపుటి : 1 | సంచిక : 28 | పేజీలు : 8


# ఎగిరింది జాతీయ పతాకం ఎగిరింది..!



స్వాతంత్ర్యాన్ని బహుమతిగా ఇచ్చిన

## మహనీయులను స్మరిద్దాం



### ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి

### ఏయూలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

**ఏయూ న్యూస్, ఆగస్టు** :మనకు స్వాతంత్ర్యాన్ని బహుమతిగా ఇవ్వడానికి స్వాతంత్ర్య పోరాటం చేసి, ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహనీయులను స్మరించుకుంటూ నవభారతావని నిర్మాణంలో భాగం కావాలని యువతకు ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి పిలుపునిచ్చారు. ఆగస్టు 15 ఉదయం ఏయూ మైదానంలో జాతీయ పతాకాన్ని ఎగురవచేసి ఎన్‌సిసి విద్యార్థుల గౌరవ వందనాన్ని ఆయన స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరంలో ఆంధ్రవిశ్వవిద్యాలయం ఆచార్యులు, విద్యార్థులు కీలక పాత్ర పోషించారన్నారు. ఏయూలో చదువుకున్న దుర్గాబాయి దేశముఖ్ మహిళా ఉద్యమాలను ముందుండి నడిపించారన్నారు. ఉప్పు సత్యాగ్రహం, శాసనోల్లంఘన ఉద్యమాలలో ఏయూ విద్యార్థులు భాస్వాములు అయిన సందర్భాలను గుర్తుచేసారు. ఉప్పు సత్యాగ్రహ సమయంలో దేశ నాయకులను అరెష్టులను నిరశిస్తూ ఏయూ ఉపకులపతి కట్టమంచి రామలింగా రెడ్డి రాజీనామా చేసారన్నారు. క్విట్ ఇండియా ఉద్యమంలో తరగతుల బహిష్కరణ, స్వాతంత్ర్య పోరాట యోధులకు సమాచారాన్ని చేరవేసే వ్యక్తులుగా ఏయూ విద్యార్థులు పనిచేసారన్నారు.

దేశభక్తి, కరుణ, సహనం, స్వీయ నిగ్రహం, నిజాయితీ, క్రమశిక్షణ,మహిళల పట్ల గౌరవం వంటి మంచి లక్షణాలతో ఆధునిక

తరువాయి 2 లో



# నైపుణ్యాలతో యువతను సుసంపన్నం చేయాలి




- పాఠశాల స్థాయి నుంచి స్కిల్ డవలప్‌మెంట్‌లో భాగం కావాలి
- ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాదరెడ్డి

**ఏయూ న్యూస్, ఆగస్టు** : నైపుణ్యాలతో యువతను సుసంపన్నం చేయాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. ఆగస్టు 16 ఉదయం ఏయూ రసాయన శాస్త్ర విభాగం సమావేశ మంది రంలో ఏయూ, సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ, ఎన్‌సిఇఆర్‌టి సంయుక్తంగా నేషనల్ కరికులం ఫ్రేమ్‌వర్క్ అంశంపై నిర్వహించిన వర్క్‌షాప్‌లో ఆయన పాల్గొని ప్రసంగించారు. అనంతరం మాట్లాడుతూ పాఠశాల స్థాయినుంచి నైపుణ్యాలు, క్రమశిక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. నేటి సమాజం మార్కులు కొలమానంగా మారిపోయిందని, అభ్యసనంలో ఆనందం పొందే విధానం ఉండాలన్నారు.

సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య టి.వి కట్టిమని మాట్లాడుతూ ప్రాధమిక విద్యను బలోపేతం చేయాలని, విద్యార్థికి ఉపయుక్తంగా ఉండాలన్నారు. సమాజం కేంద్రంగా చేసుకునే విద్యను అందించాలన్నారు.

ఆర్ఐఇ,ఎన్‌సిఇఆర్‌టి

తరువాయి 8 లో

స్వచ్ఛ క్యాంపస్‌లో

## యువత భాగస్వామ్యం



వార్త 2 లో

## ఎగిరిందీ...

# జాతీయ పతాకం ఎగిరిందీ...!

▶▶ మొదటి పేజీ తరువాయి

ప్రజాస్వామ్య సమాజాన్ని నిర్మిద్దామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి ఆకాంక్షలు, ఆశయాలను సాకారం చేసే దిశగా కృషిచేయాలన్నారు. దేశంలోని అత్యుత్తమ విశ్వవిద్యాలయాలలో ఒకటిగా ఏయూను నిలపడంలో భాగం కావాలని సూచించారు.

కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ప్రిన్సిపాల్స్, డీన్‌లు, అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఆజాదీకా అమృత్ మహోత్సవ్, హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలలో భాగంగా నిర్వహించిన క్రీడా పోటీలలో విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు.





# ఎన్.ఎస్.ఎస్ శాంతిర్యాలీ

**ఏయూ న్యూస్, ఆగస్టు :** భారతదేశంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోన్న అజాధిక అమృత్ మహోత్సవం లో భాగంగా ఎంవిపి కాలనీలో ఏ.ఎస్ . రాజా మహిళ కళాశాల, ఆంధ్ర యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ యూనిట్, మానవతా స్వచ్ఛంద సంస్థ సంయుక్త ఆద్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ.ఎస్. రాజా కళాశాల ప్రిన్సిపల్, సాంబశివరావు ఈ ర్యాలీని ప్రారంభించారు. అనంతరం అజాదికా అమృత్ మహోత్సవ్: వేడుకలలో భాగంగా ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పించారు. మానవతా స్వచ్ఛంద సంస్థ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ శాంతి ర్యాలీ ఆగస్టు 20న పెదవాల్తేర్ ఐ ఆసుపత్రి కూడలి నుండి శివాజీ పార్క్ మీదుగా వాల్తేర్ కూడలి వరకూ సాగిందడి. ఈ కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ ఊర్మిళాదేవి, ఆంధ్ర యూనివర్సిటీ ఆచార్యులు ఎన్.ఏ.డి పాల్, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు ఆచార్య పరమేశ్వరరావు, గౌరవ ఛైర్మన్ సుదర్శనరావు, ఆచార్య జానకి రామ్, డాక్టర్ హర్‌నాథ్ నరేష్ కుమార్ రెడ్డి, ఖాదర్ బాబా తదితరులు పాల్గొన్నారు.




## స్వచ్ఛ క్యాంపస్‌లో యువత భాగస్వామ్యం

**ఏయూ న్యూస్, ఆగస్టు :** ఆంధ్ర విశ్వవిద్యాలయం స్వచ్ఛభారత్ స్ఫూర్తిని పుచ్చుకున్నారు. తమ విభాగాన్ని తామే స్వయంగా శుభ్రం చేసుకోవడానికి నడుం బిగించారు. ఏయూ సోషల్ వర్క్ విభాగం విద్యార్థులు ఆగస్టు 18 ఉదయం, తమ విభాగం పరిసరాలను శుభ్రం చేసే బాధ్యతను భుజానికి ఎత్తుకున్నారు. పలుగు పార పట్టుకొని పరిశరాలను శుభ్రం చేశారు. విదేశీ విద్యార్థులు సైతం ఈ క్రతువులో భాగమై తమ అభిమానాన్ని చాటుకున్నారు. కత్తి పార పట్టుకొని కలుపు మొక్కలు ఏరివేశారు. పారిశుద్ధ్య సిబ్బంది కోసం వేచి చూడకుండా బాధ్యతగా తమ విభాగాలను పరిశుభ్రం చేసుకొని ఆదర్శంగా నిలిచారు. సోషల్ వర్క్ విభాగం విద్యార్థులను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ప్రశంశించారు.



# ఆర్ట్ గ్యాలరీలో ఏయూ పూర్వ విద్యార్థి ప్రతిభ

ఏయూ న్యూస్, ఆగస్టు : ఆంధ్ర విశ్వవిద్యాలయం ఫైన్ ఆర్ట్స్ పూర్వ విద్యార్థి ఆర్టిస్ట్ కనుమూరి శ్రీనివాసరావు ప్రతిభను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ప్రశంసించారు. విశాఖ నగరంలో నిర్వహించిన ఈ ఆర్ట్స్ గ్యాలరీని వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్ దుబాయి యుఏఇ ఎట్‌ద రేట్‌ఆఫ్ డైస్ ఆర్ట్స్ గ్యాలరీద్వారా పెయింటింగ్ పోటీలను మాస్టర్ చిత్రాలను వైస్ ఛాన్సలర్ వీక్షించారు. అనంతరం శ్రీనివాస్ ప్రతిభను కొనియాడారు. ఈ గ్యాలరీలో





శ్రీనివాస్ గిసిన చిత్రాలు 10 వరకూ ఉన్నాయి. ఫైన్ ఆర్ట్స్ కోర్సు చేసిన పూర్వ విద్యార్థులు ప్రపంచ వ్యాప్తంగా ఉపాధి అవకాశాలు పొందుతున్నారని, అలాగే శ్రీనివాసరావు మంచి ఆర్టిస్టుగా పేరు సంపాదించడం వర్సిటీకి గర్వకారణంగా వైస్ ఛాన్సలర్ పేర్కొన్నారు.




ఆంధ్రా యూనివర్సిటీ మేధావులకు పుట్టిల్లు. ఇక్కడ చదివిన వారు ఎంతో మంది ప్రపంచ మేధావులుగా ఎదిగారు. ఆంధ్రా యూనివర్సిటీ అంటే ఒక పేరు కాదని, ఇది ఒక బ్రాండ్ అని నిరూపించారు. అటువంటి వారిలో ప్రొఫసర్ జి.ఎల్ఎన్ రాజు ఒకరు.

గొట్టిముక్కల లక్ష్మీ నరసింహరాజు విజయనగరం శివారు, డెంకాడలో పుట్టి పెరిగారు. ఆయన స్వగ్రామం ప్రస్తుత అనకాపల్లి జిల్లా రాంబిల్లి గ్రామం. ఈయన సంపన్న కుటుంబానికి చెందిన వారు. ఇతని తండ్రి భూపతి రాజు ఎమ్మెల్సీ. పాఠశాల విద్య డెంకాడలోని ఓ ప్రైవేటు కాన్వెంట్‌లో పూర్తి చేశారు. 1962లో 12వ తరగతి గణితం, జీవశాస్త్రం ప్రధాన సబ్జెక్టుగా పట్టభద్రుడయ్యాడు. అక్కడ ప్రథమ స్థానంలో నిలిచారు. అనంతరం ఏయూ కాలేజి ఆఫ్ ఇంజినీరింగ్ (బి.ఇ) డిపార్ట్ మెంట్ ఆఫ్ కెమికల్ ఇంజినీరింగ్‌లో ప్రవేశం పొందారు. 1967–69 కెమికల్ ఇంజినీరింగ్‌ల్‌లో గ్రాడ్యుయేట్ చేశారు. 1976–96 వరకూ ఇంజినీరింగ్ ఏరో స్పేస్‌లో పనిచేసి, 1996లో ఇండియాకు వచ్చారు. అనంతరం యూనివర్సిటీ ఆఫ్ వెస్ట్ ఫ్లోరిడా నుండి ఎంటెక్ పట్టభద్రుయ్యారు. 1976–79లో యు.ఎస్.ఏ హెచ్‌ఐఎన్‌సీ లో పని చేశారు. అలాగే ఇంజినీరింగ్ అండ్ ఏయో స్పేస్ హెూమ్ ఇండియా లో పని చేసి తిరిగి వచ్చారు. 1996 లో మహతి విద్యాసంస్థల చైర్మన్ ప్రొఫెసర్ జి.ఎల్. ఎన్.రాజు ప్రయాణం అనేక ముఖ్యమైన మలుపులు తిరిగింది. రాజు సతీమణి సరస్వతి జిమ్మీ కార్టర్స్ ఫౌండేషన్‌లో పని చేస్తున్నారు. రాజుకు ముగ్గురు పిల్లలు ఉన్నారు. వీరు కూడా మంచి ప్రతిభావంతులుగా ఎదిగారు. విద్యా సంస్థలు మరియు పరి శ్రమల వరుసను స్థాపించి, అతను అపారమైన పేరు, సద్భావన మరియు ముఖ్యంగా, అసం ఖ్యాక పేదల ఆశీర్వాదాలను సంపాదిం చారు. అనంతర ఆయన పలు కోర్సులు చదివారు. దీనిలో భాగంగా ఎన్విరాన్‌మెంట్ స్టడీస్, రోడ్ సేఫ్టీ, ఇండ్రస్ట్రియల్ అండ్ టూరిజం డవలప్‌మెంట్, ఉమెన్ ఎంపవర్‌మెంట్ ప్రోగ్రామ్ చదివారు. ఫౌండర్ పి.ఆర్. గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ హెడ్ క్వార్టర్ ముంబైలో ఛైర్మన్‌గా పనిచేశారు. హైడ్రో సోలార్ అండ్ విండ్ పవర్ ప్రాజెక్టులను దేశ వ్యాప్తంగా అభివృద్ధికి కృషి చేశారు. ఆయన పలు కార్యాలయాలలో పనిచేసి మంచి పేరు తెచ్చుకున్నారు. ప్రొపెషనల్ ఇంజినీరింగ్ ఏపీ పేపర్ మిల్లు, చీఫ్ మెమోటర్ కొబ్బరి పరిశ్రమ, యూపీ లయన్స్ క్లబ్ ఫెయిర్ ఛైల్డ్ అధ్యక్షుడిగాను, ఎన్‌యుడబ్ల్యుఎఫ్ ఇంజినీర్ సభ్యుడిగాను యుఎస్ఎ ఇంజినీరింగ్ కౌన్సిల్ సభ్యుడిగాను, ఇండస్ట్రియల్ ఇంజినీర్ ఆఫ్ ది ఇయర్ సభ్యుడిగాను, యు.ఎస్.ఎ ఎన్విరాన్‌మెంటల్ కౌన్సిల్, యుఎస్ఎ ఎన్ఐసియుఎస్ఎ నుండి డైరెక్టర్ గుడ్ విల్ అంబాసిడర్‌గాను, ఇంగ్లాండ్ కల్వామ్ వ్యవస్థాపకుడు చౌమ న్ మహతి, జె.వి. అండ్ డిజియాలెస్ట్ ఛైర్మన్, విశాఖ టూరిజం పెస్ట్ ఛైర్మన్‌గాను, అకాడమీ అడ్వయిజర్ కల్నల్ ఆఫ్ ఫార్మ్ అధ్యక్షుడుగాను, ప్రెసిడెంట్ రోటరీ క్లబ్ విశాఖ పట్నం, ఛైర్మన్ టూరిజం ఏపీ ఛాంబర్ విశాఖపట్నం, ఛైర్మన్ స్కిల్ డవలెప్‌మెంట్ ఏపీ ఛాంబర్ విశాఖపట్నం జోన్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఎడ్యుకేషన్ కమిటీ ఏపీసీ విశాఖపట్నం జోన్ 2021–22లో బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఆయన పదవీ విరమణ చేసినప్పటికీ పలు సామాజిక కార్యక్రమాలలో పని చేస్తూ మంచి పేరు తెచ్చుకుంటున్నారు. తాను పూర్వ విద్యార్థుల అసోసియేషన్‌లో ఉంటూ ఆంధ్రవిశ్వవిద్యాలయానికి సేవలందించడం తన ధ్యేయమని, ఏయూకూ తను ఎల్లప్పుడు రుణపడి ఉంటానని, తన ప్రతిభ, అనుభవం ఏయూకు ఉపయోగపడేందుకు కృషి చేస్తానని జీఎల్ఎన్ రాజు పేర్కొన్నారు.



ప్రొఫసర్ జి.ఎల్ఎన్ రాజు







# ఎన్ఎస్ఎస్ అధికారులు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

## ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి




**ఏయూ న్యూస్, ఆగస్టు :** ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారులు వలంటీర్లకు తగిన శిక్షణ ఇచ్చి, అవి ప్రజలకు చేరేలా చూడాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి అన్నారు. యూనివర్సిటీ టి.ఎల్.ఎన్ సభా హాలులో ఆగస్టు 17న జరిగిన జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారుల వార్షిక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గాంధీజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యం భావన ప్రోగ్రాం అధికారులు సాకారం చెయ్యాలన్నారు. కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్టులను ప్రోగ్రాం అధికారులు విజయవంతం చేయ్యాలని సూచించారు. సమావేశంలో గౌరవ అతిథిగా పాల్గొన్న జాతీయ సేవాపథకం శిక్షణా కేంద్ర రాష్ట్ర సమన్వయకర్త డాక్టర్ పి. రామచంద్రరావు మాట్లాడుతూ సేవా కార్యక్రమా లను డాక్యుమెంట్ చెయ్యడం చాలా అవసరం అన్నారు. ప్రొగ్రాం అధికారులు చక్కటి ప్రజా సంబంధాలను కలిగి, ప్రజలకు ప్రభుత్వానికి వారధులుగా ఉండాలలన్నారు. వివిధ రకాల రికార్డులు, రిపోర్టులు, ఖాతాలు ఎలా రాయాలో వివరించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ ఎస్. హరనాథ్ మాట్లాడుతూ జాతీయ స్థాయి కార్యక్రమాలలో, ప్రజలను చైతన్య పరిచే ప్రచార విషయాలలో ఎన్ఎస్ఎస్ కార్యకర్తలు ముందున్నారని ప్రశంసిం చారు. విద్యార్థులు దేశభక్తిని, సామాజిక బాధ్యతను పెంచుతున్న ప్రొగ్రాం అధికారులను అభినందించారు. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు ప్రొఫెసర్ పరమేశ్వరరావు, ఆచార్య ఆర్. సుదర్శనరావు, వివిద రకాల సేవా కార్యక్రమాలపై మాట్లాడారు. ఈ కార్యక్రమానికి విశాఖ జిల్లా ప్రొగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి స్వాగతోపాన్యాసం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విజయనగరం జిల్లా ప్రోగ్రాం అధికారి ఎం. శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# మురికి వాడల్లో సెన్సిటైజేషన్ ప్రొగ్రామ్‌పై అవగాహన



**ఏయూ న్యూస్, ఆగస్టు :** సెంటర్ ఫర్ స్టడీ ఆఫ్ సోషల్ ఎక్స్‌క్లూజన్ అండ్ ఇన్‌క్లూజివ్ పాలసీ, (సీఎస్ఎస్ఇఐపి) ఆంధ్రా యూనివర్శిటీ ఆగస్టు 17న జీవీఎంసీలో "శానిటేషన్, హైజీన్ అండ్ పబ్లిక్ హెల్త్ ఫర్ స్లమ్ డివెల్లర్స్ ఫర్ విశాఖపట్నం సిటీ" అనే అంశంపై సెన్సిటైజేషన్ ప్రోగ్రామ్‌ను నిర్వహించింది. ప్రాథమిక పాఠశాల, పెదజాలరిపేటలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని ఏయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.కృష్ణమోహన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. కృష్ణమోహన్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి ఆరోగ్యాన్ని కాపాడుకోవడం, దేశాభివృద్ధికి దారితీస్తుందని వివరించారు. మహమ్మారి, కోవిడ్-19 మానవ జీవితాలను ఎలా ప్రభావితం చేసిందో వివరించారు. పారిశుధ్యం, పరిశుభ్రతపై పేదలు, మురికివాడల నివాసితులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఆరోగ్యవంతమైన కుటుంబాలు, పరిశుభ్రమైన వాతావరణం సంపన్న దేశాన్ని తయారు చేస్తాయని పేర్కొన్నారు. వారి కుటుంబాలు అంటువ్యాధుల బారిన పడకుండా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే అన్నారు.

ఆంధ్రా మెడికల్ కాలేజిలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ కమ్యూనిటీ మెడిసిన్ హెడ్ రిసోర్స్ పర్సన్, డా.వై.పద్మశ్రీ మాట్లాడుతూ సరైన పారిశుధ్యం, పరిశుభ్రత, వ్యక్తిగత స్థాయిలో వాటిని ఎలా నిర్వహిం చాలి అనే విషయాన్ని పేర్కొన్నారు. ఆహారం తీసుకునే ముందు, తర్వాత సబ్బుతో కనీసం 30 సెకన్లు చేతులు కడుక్కోవాలన్నారు. "ఫుడ్ పాయిజనింగ్" వల్ల ప్రజలు ఎలా ప్రభావితమవుతారు అనే విషయాన్ని వివరించారు. వంట చేసే ముందు కూరగాయలు, పండ్లను పూర్తిగా శుభ్రం చేయవలసిన అవసరాన్ని కూడా ఆమె ప్రస్తావించారు. ఎక్కువ కాలం నిల్వ చేసిన నీటిని ఉపయోగించకూడదని ఆమె పేర్కొన్నారు. పౌష్టికాహారం, ఆరోగ్యకరమైన జీవనశైలి, మాదక ద్రవ్యాల దుర్వినియోగం మొదలైన వాటి ఆవశ్యకతను ఆమె వివరించారు.

ఆంధ్రా మెడికల్ కాలేజి. డిపార్ట్‌మెంట్ ఆఫ్ కమ్యూనిటీ మెడిసిన్ అసిస్టెంట్ ప్రొఫెసర్, ప్రొగ్రామ్ రిసోర్స్ పర్సన్ డాక్టర్ వి. సౌమ్య మాట్లాడుతూ నీటి ద్వారా సంక్రమించే, వెక్టర్ వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. డెంగ్యూ, మలేరియా, కలరా, చికున్‌గున్యా మొదలైన వాటి ద్వారా ప్రజారోగ్యానికి హాని కలిగించే దోమల వృద్ధికి దారితీస్తున్నందున నీరు నిలిచిపోకుండా నివారించాలని పేర్కొన్నారు. కుక్కకాటుపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆమె కోరారు. సరైన టీకా ద్వారా ఏంటీ రేబిస్ ద్వారా ఇటువంటి సందర్భాల్లో తక్షణ వైద్య సహాయం. ప్రజారోగ్య సిబ్బంది అవసరమైన ఆరోగ్య సంరక్షణ, సహాయాన్ని పొందాలన్నారు. ఆంధ్ర ప్రదేశ్ మున్సిపల్ టీచర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం.రవి సిద్దార్థ తన ప్రసంగంలో మురికివాడల నివాసితులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వారి రోజువారీ జీవితంలో పరిశు భ్రమైన అలవాట్లను ఆచరించడం ద్వారా సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల ఆరోగ్యాన్ని, పరిశుభ్రతను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆయన పిలుపునిచ్చారు.

సెంటర్ డైరెక్టర్ డా.పి.సుబ్బారావు అధ్యక్షోపన్యాసం చేస్తూ ఈ చైతన్య కార్యక్రమం లక్ష్యాలను వివరించారు. మురికివాడల్లోని పేదలు సాధారణంగా సీజనల్ వ్యాధుల బారిన పడే అవకాశం ఉన్నందున ఈ వర్షాకాలంలో ఈ కార్యక్రమం ప్రజలకు ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎన్.బాబావలి, డాక్టర్ .జి.శాంతరావు, కేంద్రం యొక్క సిబ్బంది, జీవీఎంసీ పాఠశాల హెచ్ఎం, సిబ్బంది. సుమారు 100 మంది బస్తీవాసులు పాల్గొన్నారు.

# ఆచార్య విజయ్‌మోహన్‌కు ఐఐపిఇ రిజిస్ట్రార్ డాక్టర్ మురళీకృష్ణ అభినందనలు



**ఏయూ న్యూస్, ఆగస్టు :** ఆంధ్ర విశ్వ విద్యాలం కాలేజి ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ విభాగం చీఫ్ వార్డెన్ ఆచార్య ఎన్.విజయ మోహన్‌ను ఆగస్టు 16న ఇండియిన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీ(ఐఐపిఇ) రిజి స్ట్రార్ డాక్టర్ బి. మురళీకృష్ణ అభినం దించారు. ఈ సందర్భంగా డాక్టర్ మురళీ కృష్ణ మాట్లాడుతూ క్రీడా విభాగం డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహించిన ఆచార్య ఎన్.విజయమోహన్ ఎంతో సమర్ధవంతంగా యూనివర్సిటీ క్రీడలు నిర్వహించారన్నారు. అదే విధంగా యూనివర్సిటీ వైఎస్ఆర్ జగనన్న టి-20 క్రికెట్ కప్ రెండేళ్లు కూడా ఎంతో విజయవంతంగా నిర్వహించారన్నారు. ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు.







# ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు



ఆంధ్రా యూనివర్సిటీ 76వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్యాన్ని బహుమతిగా ఇవ్వడానికి స్వాతంత్ర్య పోరాటం చేసి, ధన, ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహనీయులను స్మరించుకున్నారు. ఇందులో భాగంగా మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నవభారతావని నిర్మాణంలో భాగం కావాలని యువతకు ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం ఉదయం ఏయూ మైదానంలో జాతీయ పతాకాన్ని ఎగురవచేసి ఎస్‌సిసి విద్యార్థుల గౌరవ వందనాన్ని ఆయన స్వీకరించారు. ముందుగా గాంధీజి విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆంధ్రాయూనివర్సిటీ సిల్వర్ జూబ్లీ క్రీడా మైదానం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్వతంత్ర వేడుకల్లో ఏయూ వీసీ ఆచార్య.పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్‌సీసీ విద్యార్థుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జాతీయ పతాకం ఎగుర వేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు దేశ భక్తి గీతాలు ఆలపించారు. అనంతరం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డితో పాటు, రెక్టార్ ఆచార్య కె. సమత, రిజిస్ట్రార్ వి.కృష్ణమోహన్ స్వాతంత్ర వేడుకల ప్రాముఖ్యతపై మాట్లాడారు. వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్, స్టూడెంట్ అఫైర్స్ డీన్ ఆచార్య ఎన్.విజయమోహన్, విభాగం హెడ్ డాక్టర్ కె.పల్లవి తదితరులు కార్యక్రమం నిర్వహించారు.

















# సామాజిక సమస్యలపై యువతకు అవగాహన కల్పించాలి



## -ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు నాయకత్వాన్ని అందింపుచ్చుకోవాలి
## -కోవిడ్ సమయంలో ఎన్ఎస్ఎస్ వలంటీర్ల సేవలు నిరుపమానం
## ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి

**ఏయూ న్యూస్, ఆగస్టు :** ఫుడ్ సైన్స్‌లో ఇంటిగ్రేటెడ్ కోర్సు, ఫుడ్ టెక్నాలజీలో ఇంజనీరింగ్ కోర్సులను ప్రారంభి చాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సూచించారు. ఆగస్టు 18 ఉదయం నిర్వ హించిన వార్షిక బోర్డ్ ఆఫ్ స్టడీస్ సమావేశం లో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సంద ర్భంగా వీసీ ప్రసాదరెడ్డి మాట్లాడుతూ ఇన్నో వేషన్, ఇంక్యు బేషన్ రంగాలకు అత్యధిక ప్రాధా న్యత ఇవ్వడం జరుగుతోందన్నారు. గ్రాస్ ఎన్ రోల్‌మెంట్ రేషియోను పెంపొందించే విధంగా దూరవిద్య కేంద్రం సేవలు విస్తృతం చేయడం, ఆన్‌లైన్ కోర్సులను ప్రారంభించాలని సూచిం చారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నూతన విద్య విధానం 2020పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సకాలంలో పరీక్షలను నిర్వహించి, ఫలితాలను ఇవ్వడంతో విద్యార్థులు భారీ వేతనాలలో ఉపాధి అవకా శాలు లభించాయన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థు లతో పోటీ పడుతూ సైన్స్, ఆర్ట్స్ కళాశాలల విద్యార్థులు సైతం ఉద్యోగ అవకాశాలు సాధిం చారని వివరించారు. ప్రతీ విభాగ ఆచార్యులు పూర్వవిద్యార్థులతో అనుసంధానం అయి ఉండాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులతో సైతం మాట్లాడటం ఎంతో అవసరమన్నారు. త్వరలో విదేశాలలో సైతం ఏయూ పూర్వ విద్యార్థుల సంఘాలను ప్రారంభిస్తామన్నారు. దూరవిద్య కేంద్రంలో నిర్వహించే ఎంబిఏ, ఎంసిఏ కోర్సుల కాల వ్యవధిని రెండేళ్లకు మార్పు చేయాలని, గ్రేడింగ్ సిస్టం అమలు చేయాలని సూచించారు. త్వరలో ఆడియో ఇంజనీరింగ్ కోర్సును ప్రారంభిస్తామన్నారు. పీజీ విద్యార్థులకు త్వరలో న్విహించే ఓరియంటేషన్ ప్రోగ్రాంలో పూర్వవిద్యార్థులను భాగం చేస్తామన్నారు. నేటి తరం విద్యార్థులకు ఏయూ ప్రాముఖ్యత, విశిష్టతలను తెలియజేయాల్సిన అవసరం ఆచార్యులపై ఉందన్నారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, అకడమిక్ డీన్ ఆచార్య ఎన్.కిషోర్ బాబు, ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

# ఏయూ వద్ద ఉచిత పుస్తక పంపిణీ మేళా



**ఏయూ న్యూస్, ఆగస్టు :** మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆంధ్ర యూనివర్సిటీ ఇన్ గేట్ వద్ద ఉచిత పుస్తకాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్ వారి చాంబర్ లో ఉచిత పుస్తకాల పంపిణీ మేళా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఖాజా వైస్ ఛైర్మన్ బాబూ బాయ్ (చిస్టి) ఈ కార్యక్రమం నిర్వహించారు. ఆర్‌డీఓ డి. హుస్సేన్, జాయింట్ కమిషనర్ కమర్షియల్ టాక్స్ రఘునాథరెడ్డి, మెరైన్ సీఐ హుస్సేన్ సుఖీభవ డైరెక్టర్ మీర్ అబ్బాస్ హుస్సేన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా అతిథులను ఘనంగా సత్కరించారు. అనంతరం విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆర్‌డీఓ హుస్సేన్ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాన్ని నిరుపేద విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇటువంటి కార్యక్రమం నిర్వహించిన ఖాజా బాబు బాయ్‌ని కొనియాడారు. కమర్షియల్ టాక్స్ జాయింట్ కమిషనర్ రఘునాథరెడ్డి మాట్లాడుతూ ఉచిత పుస్తకాల పంపిణీ శిబిరంలో విద్యార్థులకు ఎంతో అవసరమైన పుస్తకాలు ఉన్నాయని వాటిని ఉపయోగించుకోవాలని సూచించారు.

# ఏయూలో హెచ్‌పిసిఎల్ చెయిర్ ప్రొఫెసర్ ఏర్పాటు చేయండి

## ఏయూను సందర్శించిన హెచ్‌పిసిఎల్ ఈస్ట్ జోన్ చీఫ్ జనరల్ మేనేజర్ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో మర్యాదపూర్వక భేటీ



**ఏయూ న్యూస్, ఆగస్టు :** ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్(హెచ్‌పిసిఎల్) ఈస్ట్ జోన్ చీఫ్ జనరల్ మేనేజర్(రిటైల్) ఎస్.హరి ప్రసాద్ సందర్శించారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఏయూ పూర్వవిద్యార్థి అయిన హరి ప్రసాద్‌ను వీసీ అభినందించారు. ఏయూ పూర్వ విద్యార్థులు విభిన్న రంగాలలో అత్యున్నత స్తానాలకు ఎదగడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంలో ఏయూలో జరుగుతున్న స్టార్టప్, ఇంక్యుబేషన్ సెంటర్‌ల ఏర్పాటు తదితర అంశాలను వివరించారు. నవరత్న సంస్థగా నిలుస్తున్న హెచ్‌పిసిఎల్ ఏయూలో చెయిర్ ప్రొఫెసర్‌లు ఏర్పాటు చేయాలని వీసీ ప్రతిపాదన చేసారు. తద్వారా రెండు సంస్థలకు ఎంతో ఉపయుక్తంగా నిలుస్తుందన్నారు. పరిశ్రమల అవసరాలకు అనుగునంగా తగిన పరిశోధనలు జరపడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు. ఏయూ ప్రతిపాదన స్వాగతించిన హరి ప్రసాద్ ప్రతిష్టాత్మకమైన, శతాబ్దానికి చేరువవుతున్న ఏయూతో కలసి పనిచేయడం ఎంతో గర్వకారణమన్నారు. అనంతరం ఏయూలో చెయిర్ ప్రొఫెసర్ ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదన లేఖను ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ హెచ్‌పిసిఎల్ సిజిఎం హరి ప్రసాద్‌కు అందజేశారు.

# క్వాంటిటేటివ్ టెక్నిక్స్ మేడ్ ఈజీ పుస్తకావిష్కరణ



**ఏయూ న్యూస్, ఆగస్టు :** దూర విద్యాకేంద్రం విశ్రాంత ఆచార్యుడు ఆచార్య డి. ఆనంద రావు రచించిన క్వాంటిటేటివ్ టెక్నిక్స్ మేడ్ ఈజీ అనే పుస్తకాన్ని ఆగస్టు 17న ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ఆవిష్కరిం చారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె. సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ , డీన్ ఆచార్య కిషోర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ అధ్యయన కేంద్రానికి పుస్తకం అందజేత

**ఏయూ న్యూస్, ఆగస్టు :** సజీల్ గోరీ అహ్మద్, అహ్మదీయా ముస్లిం కమ్యూనిటీ, ఆంధ్రప్రదేశ, తెలంగాణ జనరల్ సెక్రటరీ, ఆంధ్రా యూనివర్సిటీలోని గాంధీయన్ స్టడీస్ సెంటర్‌ను సందర్శించి మహాత్మా గాంధీకి నివాళు లర్పించారు. "ప్రపంచ సంక్షోభం మరియు శాంతికి మార్గం" అనే పుస్తకాన్ని గాంధీయన్ స్టడీస్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ చల్లా రామకృష్ణకు అందించారు. అహ్మదీయా సమాజం శాంతి ప్రేమికులని, కోపం లేని జీవితం అనే ఇతివృత్తంపై గాంధేయ అధ్యయనాలకు సహకరించాలని ఆయన అన్నారు. ద్వేషం అనే చీకటి మేఘాలతో నిండిన ప్రపంచంలో కొనసాగుతున్న గందరగోళానికి కోపమే కారణమని డాక్టర్ రామకృష్ణ అన్నారు. తారిఖ్ ముహమ్మద్, డాక్టర్ కృష్ణవీర్ అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.



# నాడు - నేడులో
# నాగార్జున హాస్టల్ మరమ్మతులు



**ఏయూ న్యూస్, జూన్ :** ఆంధ్ర విశ్వవిద్యాలయం కాలేజి ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ బాయ్స్ హాస్టల్ (నాగార్జున బ్లాక్)లో ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉంది. ఈ హాస్టల్‌లో చదివిన విద్యార్థులు ఉన్నత అధికారులుగాను, ప్రజా ప్రతినిధులు గాను ఎదిగారు. అదే విధంగా విదేశాలలో ఉన్నతోద్యోగాలు సాధించిన వారు ఎంతో మంది ఉన్నారు. ఈ హాస్టల్ పూర్వ విద్యార్థులు ఏయూనూ సందర్శించి, ఈ హాస్టల్‌ను వారు నివసించిన గదులను చూడడమే కాకుండా వారి పిల్లలకు తీపి గుర్తులుగా చెబుతుంటారు. ఇటీవల వచ్చిన పూర్వ విద్యార్థి వసతి గృహాన్ని చూసి భవనం రూపు రేకలు మారి శిథిలావస్థకు చేరుకున్నట్లు గుర్తించి విషయాన్ని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి దృష్టి



తీసుకు వచ్చారు. ఈ నేపథ్యంలో వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి స్పందించి, నాగార్జున హాస్టల్ మరమ్మతులకు ప్రతిపాదనలు చేయాల్సిందిగా ఏయూ ఇంజినీరింగ్ అధికారి శంకరరావుకు సూచించారు. అనంతరం ఇంజినీరింగ్ అధికారి నాగార్జున హాస్టల్ పరిశీలించి, హాస్టల్ శ్లాబ్ పెచ్చులూడిపోయి బీటలు వారడం గమనించారు. అదే విధంగా గోడలు దెబ్బతిన్నాయి. స్తంభాలు కూడా పగుళ్లు బారాయి. చాలా వరకూ గోడలు బీటలు వారాయి. రూముల్లో అయితే విద్యుత్ వైర్లు తెగిపోయి అస్తవ్యస్తంగా ఉన్నాయి. అలాగే ద్వారబంధాలు, తలుపులు దెబ్బతిన్నాయి. గోడకున్న బీమ్‌లు కూడా పెచ్చులూడిపోయి. లోపల ఇనుప రాడ్లు బయటకు కనిపించే విధంగా ఉన్నాయి. కిటికీలు ఊసలు తుప్పు పట్టి తలులుపు కూడా విరిగిపోయాయి. పిట్టగోడలు కూడా ఎక్కడికక్కడ బీటలు వారినట్లు గమనించారు. ఈ మేరకు వీటి మరమ్మతులుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డికి అందజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నాడు నేడు పథకంలో ఈ హాస్టల్ మరమ్మతులు చేపట్టే విధంగా ఈసీ సమావేశంలో ప్రతిపాదించి, సభ్యుల ఆమోదంతో తీర్మానించిన అనంత ˇరం నాడు నేడులో ఈ పనులు ప్రారంభించారు. ఈ భవనం ఈ నెలలో విద్యార్థులకు అందుబాటు లోకి రానుంది. పూర్తి స్థాయి మరమ్మతులు చేపట్టి మరో 20 ఏళ్ల వరకూ ఎటువంటి మరమ్మ తులు అవసరం లేకుండా నాణ్యతా ప్రమాణాలు పాటించి ప్రత్యేక చర్యలు తీసుకుంటు న్నట్లు ఏయూ ఇంజినీరింగ్ అధికారి శంకరరావు తెలిపారు. ఈ భవనం మరమ్మతులు చేయడం వలన రూ.8కోట్ల నుండి రూ.10 కోట్లు పైగా ఏయూకు లబ్ది చేకూరింది.



నాగార్జున హాస్టల్ మరమ్మతులు నాడు నేడు లో ముమ్మరగా జరుగుతున్నాయి. హాస్టల్ పనులు ఆధునీకరణ ఈ నెలలో పూర్తి కానుంది. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి సూచనల మేరకు పనులు నిర్వ హిస్తున్నామని, ఈ పనులు పూర్తయితే వర్సిటీకి రూ.8కోట్ల నుండి రూ.10కోట్ల వరకూ లబ్ధి చేకూరుతుందని ఇంజినీరింగ్ అధికారి శంకరరావు పేర్కొన్నారు.



ఆంధ్ర విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి సూచనల మేరకు నాడు నేడులో నాగార్జుల హాస్టల్ మరమ్మతుల పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ పనులు జరుగుతున్న తీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని ఏయూ ఆర్ట్స్ కళాశాల హాస్టళ్ల చీఫ్ వార్డెన్ ఆచార్య ఎన్.విజయమోహన్ తెలిపారు.














# ఇండియా బెస్ట్ యూనివర్సిటీల్లో ఏయూకు 9వ ర్యాంకు

ఏయూ న్యూస్, ఆగస్టు : ఆంధ్ర విశ్వ విద్యాలయం అన్నిరంగాల్లోనూ అభివృద్ధి సాధిస్తుందని మరో సారి నిరూపించుకుంది. ది వీక్ హన్సా రిసెర్చ్ సర్వే -2022లో ఈ విషయం వెల్లడైంది. దేశ వ్యాప్తంగా ఉన్న వందలాది యూనివర్సిటీల్లో పలు అంశాలపై సర్వే నిర్వహించారు. ఇందులో ఆంధ్రా యూనివర్సిటీ 623/1000 పాయింట్లతో 9వ స్థానంలో నిలిచింది. 2022 లో రెండో సారి ర్యాంక్ సాధించి, ఆంధ్రా యూనివర్సిటీ తన విద్యా పరంగా అభివృద్ధిలో నిలిచింది. దీనికి కారణం ఆంధ్ర విశ్వవిద్యాలయంలో పరిశోధన, అకడమిక్ పరంగా బోధన విద్యార్థులకు నైపుణ్యంపై శిక్షణ ఇంజినీరింగ్ విద్యార్థులు స్టార్ట్ అప్‌ల ప్రతిభ ఎన్.సి.సి, ఎన్ఎస్ఎస్, క్రీడలు విద్యార్థుల ప్రతిభ, వర్సిటీలో విద్యార్థుల తరగతి గదులు మౌలిక సదుపాయాలు, ప్రయోగశాలలు ఆధునికీకరించి, విద్యార్థులకు అందుబాటులోకి తేవడం, ప్లాస్టిక్ నిషేధం, క్యాంపస్ క్లీన్ అండ్ గ్రీన్, విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం అందించడం తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నందుకు వర్సిటీకి ర్యాంకులు స్థానం సంపాదిస్తుంది. ది వీక్ హన్సా రిసెర్చ్ సర్వే -2022లో 9వ ర్యాంకు సాధించినందుకు గాను ఏయూ వీసీ మాట్లాడుతూ ఆంధ్ర యూనివర్సిటీ ప్రభుత్వ యూనివర్సిటీల్లో ప్రథమ ర్యాంకు వచ్చే విధంగా కార్యక్రమాలు చేపడుతున్నామని, రాబోయే రోజుల్లో ప్రథ ర్యాంకులో నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు ఆచార్యులు, యూనివర్సిటీ అధికారులు ఏయూ వీసీ పి.వి.జి.డి. ప్రసాదరెడ్డిని అభినందించారు.



## ఏయూ ఇంజనీరింగ్‌లో ఎన్ఆర్ఎఫ్ ర్యాంకింగ్

ఆంధ్ర విశ్వవిద్యాలయం కాలేజి ఆఫ్ ఇంజినీరింగ్ విద్యార్థుల బృందం స్టార్ట్ అప్‌లో పోటీ-2022లో ప్రతిభ సాధించారు. ఏపీఎస్‌సీహెచ్ఇ నిర్వహించిన స్టార్ట్అప్ పోటీలలో చివరి రౌండ్ వరకూ ఎంపికై ప్రతిభ సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థుల బృందం ప్రశంశా పత్రం అందుకన్నారు. ఇంజినీరింగ్‌లో ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్ కోసం ఏయూ ప్రశంశ పత్రం అందుకుంది. ఏపీఎస్‌సీహెచ్ఇ ఛైర్మన్ కె.హేమచంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు ఆచార్య రామ్‌మోహన్‌రావు, ఈ సందర్భంగా ఏయూ రిజిస్ట్రార్



ఆచార్య వి.కృష్ణమోహన్‌ను ఘనంగా సత్కరించారు. అలాగే విద్యార్థుల ప్రతిభను అధికారులు ప్రశంశించారు.

# ఉపాధి అవకాశాలు అందించే స్థాయికి యువతరం ఎదగాలి

## ఆలోచనలే పెట్టుబడిగా అవకాశాలు అందిపుచ్చుకోవాలి
## ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి

**ఏయూ న్యూస్, ఆగస్టు :** ఉపాధి అవకాశాలను సృష్టించే స్థాయికి రాష్ట్ర యువత ఎదగాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం ఏయూ ఫార్మశీ కళాశాలలో పర్దు యూనివర్సిటీతో సంయుక్తంగా ఏర్పాటు చేసిన 'బేసిక్స్ ఆఫ్ ఐపిఆర్ అండ్ దెయిర్ కమర్షియలైజేషన్' సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆలోచనలే పెట్టుబడిగా నేడు అవకాశాలను అందిపుచ్చుకోవడం జరుగుతోందన్నారు. విద్యార్థులకు జ్ఞానాన్ని అదించడం, విభిన్న అంతర్జాతీయ విశ్వవిద్యాల యాలతో సంయుక్తంగా పనిచేయడం జరుగుతోందన్నారు. ఏయూలో విధ్యార్థులకు ఉపయుక్తంగా టెక్, ఫార్మ ఇంకుబ్యేషన్ సెంటర్‌లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. 2025 నాటికి 200 పేటెంట్‌లు సాధించడం లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. దీనిలో భాగంగా ఏయూలో ఐపిఆర్ చెయిర్ ఏర్పాటు చేసామని, రాష్ట్రానికి ఐపిఆర్ నోడల్ ఏజన్సీగా ఏయూ నిలుస్తోందన్నారు. విద్యార్థులు పేటెంట్‌ల కు దరఖాస్తు చేసే



విధంగా అవసరమైన ప్రోత్సాహం, మార్గదర్శకం అందించడం జరుగుతోందన్నారు.

ఫార్మశీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వై.రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ఫార్మ రంగంలో పేటెంట్ సాధించడం, వాటి ప్రాముఖ్యతను వివరించారు. సదస్సు కన్వీనర్ ఆచార్య కె.వి రమణ మూర్తి పర్దు యూనివర్సిటీతో ఏయూ చేసుకున్న అవగాహన ఒప్పందం, దీనిలో భాగంగా నిర్వహిస్తున్న కార్యక్రమాలను వివరించారు.పర్దు యూనివర్సిటీ ఐపి ప్రొటక్షన్ ప్రోసస్ డైరెక్టర్ డాక్టర్ శర్మ డి.హెచ్.ఆర్ మాట్లాడుతూ మేధో హక్కుల ప్రాముఖ్యత వివరించారు.రెక్టార్ ఆచార్య కె.సమత మాట్లాడుతూ అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలలో ఏయూ చేపడుతున్న కార్యక్రమాలు మంచి ఫలితాలను అందిస్తున్నా యన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, రూసా సమన్వయకర్త ఆచార్య కె.వెంకట రావు, ఐపిఆర్ చెయిర్ ప్రొఫెసర్ డాక్టర్ హనుమంతు పురుషోత్తం తదితరులు ప్రసంగించారు. అనంతరం వర్సిటీ తరపున డాక్టర్ శర్మను సత్కరించారు.

# డిజిటల్ నైపుణ్యాలను పెంచుకోవాలి

## ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్



**ఏయూ న్యూస్, ఆగస్టు :** జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా ఉపాధ్యాయులు డిజిటల్ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ఆంధ్రా యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ అన్నారు. ఆగస్టు 19న స్కిల్ జిమ్ సంస్థ ప్రతినిధులు రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్‌ను ఘనసంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆంధ్రా యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పీవీజీడీ ప్రసాద్ రెడ్డి నేతృత్వంలో డిజిటల్ స్కిల్ ట్రైనింగ్ ప్రోగ్రామ్స్‌కు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. స్కిల్ జిమ్ డైరెక్టర్ శ్రీ సౌమ్యజిత్ చౌదరి, ఏయూ ఇంటర్నేషనల్ స్కూల్ ఆఫ్ బిజినెస్ డైరెక్టర్ ప్రొఫెసర్ సరబంధి, సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్ మరియు లింగ్విస్ట్. డాక్టర్ చల్లా కృష్ణవీర్ అభిషేక్, స్కిల్ జిమ్ కార్పొరేట్ కమ్యూనికేషన్స్ స్పెషలిస్ట్ మైఖేల్ కార్లియోన్ పాల్గొన్నారు.

# ఏయూను సందర్శించిన శాస్త్రవేత్త దుర్గా ప్రసాద్

ఏయూ న్యూస్, ఆగస్టు : ఆంధ్ర విశ్వవిద్యాలయం ఓషనోగ్రఫీ మెటీరియాలజీ విభాగంలో అహ్మదాబాద్‌కు చెందిన ఫిజికల్ రీసెర్చ్ లేబొరేటరీ సైంటిస్ట్ డాక్టర్ కరణం దుర్గాప్రసాద్ ఆంధ్రా విశ్వవిద్యాలయం సందర్శించారు. ఈ సందర్భంగా ప్లానెటరీ సైన్స్ అంశంపై ప్రసంగించారు. ప్లానెటరీ సైన్స్ ప్రాముఖ్యతను వివిధ అంశాలు వెల్లడించారు. భవిష్యత్ అవకాశాలను



వివరించారు. గ్రహాలపై జరుగుతున్న పరిశోధనలు, భారతదేశంలో అంతరిక్ష రంగంలో చేపడుతున్న ప్రాజెక్టులు వాటి ప్రాధాన్యత తెలియజేశారు. యువత ఈ రంగంలో ఎంపిక చేసుకోవాలని సూచించారు. భారత్ స్వయం సమృద్ధి సాధించి, అంతరిక్ష అధ్యయన రంగంలో ప్రపంచ అగ్రదేశాలతో సమానమైన ప్రతిభ చూపుతుందన్నారు. అనంతరం డాక్టర్ దుర్గా ప్రసాద్‌ను విభాగాధిపతి ఆచార్య సి.వి.నాయుడు ఘనంగా సత్కరించారు.



**ఏయూ న్యూస్, ఆగస్టు :** ఆంధ్రా యూనివర్సిటీ కాలేజి ఆఫ్ ఆర్ట్ అండ్ కామర్స్ బాయ్స్ హాస్టల్ లో స్వాతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ ఆచార్య రాజేంద్ర కర్మార్కర్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏయూ ఆర్ట్స్ కళాశాలహాస్టల్ చీఫ్ వార్డెన్ ఆచార్య ఎన్ విజయమోహన్, వ్యాయామ విద్యా విభాగం హెడ్ డాక్టర్ ఎ.పల్లవి,నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు. అలాగే డాక్టర్ వి.ఎస్ కృష్ణ కళాశాల లైబ్రేరియన్ ఆచార్య వెంకటేశ్వర్లు జాతీయ జెండాను ఆవిష్క రించి, వందనం చేశారు.



## కరాటేలో ప్రతి సాధించిన
# చిచ్చరపిడుగు మనోజ్

## అభినందించిన ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి



**ఏయూ న్యూస్, ఆగస్టు :** రాష్ట్ర స్టా ఇంటర్ ఇన్విటేషన్ కరాటే పోటీల్లో నగరానికి చెందిన బ్రూస్‌లీ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్‌కు చెందిన సీహెచ్ మనోజ్, కాటా కుమిటీ పోటీల్లో బ్రాంజ్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా బూడోకాన్ కారాటే ఏపీ చీఫ్ కోచ్ కె.చిన్నారావు మాట్లాడుతూ ఇటీవల జరిగిన పోటీల్లో మనోజ్ ప్రతిభ సాధించారన్నారు. ఈ సందర్భంగా ఏయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి మనోజ్‌ను అభినందించారు.

# ఏయూను సందర్శించిన నెదర్లాండ్స్ ప్రతినిధులు



## -వ్యవసాయ, ఆహార రంగాలలో పరిశోధనల దిశగా చర్చ

**ఏయూ న్యూస్, ఆగస్టు** :ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని నెదర్లాండ్స్‌లోని వాగెనింగెన్ విశ్వవిద్యాలయం అకౌంట్ మేనేజర్(ఏషియా) జి.కళ్యాణ చక్రవర్తి సందర్శించారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో సమావేశమయ్యారు. ఆహార, వ్యవసాయ రంగాలలో సంయుక్త పరిశోధనలు జరిపే దిశగా ప్రాథమిక చర్చలు జరిపారు. పరిశోధన, ఇన్నోవేషన్ రంగాలలో కలసి పనిచేయాలని, ఏయూలో నూతనంగా నెలకొల్పుతున్న ఫుడ్ టెస్టింగ్ లాబరేటరీలో భాగస్వామ్యం కావాలని వీసీ సూచించారు. వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతిక విధానాలు, ఉత్పత్తిని పెంపొందించడం, రైతుకు లాభదాయకంగా చేయడం వంటి అంశాలపై చర్చించారు. సిజెంట ఫౌండేషన్ ఇండియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్.భాస్కర రెడ్డి సైతం ఏయూ వీసీతో సమావేశమయ్యారు. వ్యవసాయ రంగంలో పనిచేస్తున్న తమ సంస్థ కార్యకలా పాలు, ఏయూతో భాగస్వామ్యం చేయడానికి అనువైన పరిస్థితులు తదితర అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ఏయూ ఇంక్యుబేషన్ సెంటర్ సిఈఓ రవి ఈశ్వరపు తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ చెస్ బాక్సింగ్ పోటీల్లో

# ఏయూ విద్యార్థి నాగేంద్రబాబు ప్రతిభ

**అభినందించిన ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి**



**ఏయూ న్యూస్, ఆగస్టు** : కోల్‌కత్తలో ఆగస్టు 12న జరిగిన అంతర్జాతీయ చెస్ బాక్సింగ్ పోటీల్లో ఏయూ విద్యార్థి తోట నాగేంద్రబాబు విశేషమైన ప్రతిభ కనబరిచి సిల్వర్ మెడల్ సాధించారు. మెటీరియాలజీ విభాగానికి చెందిన తోట నాగేంద్ర బాబును ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే నైపుణ్యం పెంపొందించుకోవాలన్నారు. స్పోర్ట్స్‌లో వారికున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆచార్య ఎన్ఎడి పాల్, ఏయూ బాక్సింగ్ కోచ్ సీహెచ్ అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్యాలతో యువతను సుసంపన్నం చేయాలి

▶▶ మొదటి పేజీ తరువాయి






మైసూరు ప్రిన్సిపాల్ ఆచార్య వై.శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యలో నాణ్యత పెంపొందించడం ఎంతో ప్రధానమన్నారు. గ్లోబల్ సిటిజన్స్‌గా నేటి తరాన్ని తయారు చేయాలని, దీనికి అవసరమైన నైపుణ్యాలు, సామర్థ్యాలు వారిలో పెంపొందించడం అవసరమన్నారు. వొకేషనల్ ఎడ్యుకేషన్ ప్రతీ విద్యార్థికి అవసరమన్నారు. పాఠశాల స్థాయి నుంచి మల్టీడిసిప్లీనరీ విధానం అమలులోకి వచ్చిందన్నారు. విద్యాభారతి నేషనల్ ప్రెసిడెంట్ డి.రామ క్రిష్ణా రావు మాట్లాడుతూ 2030నాటికి అందరికీ నాణ్యమైన విద్య అందించడం దీని లక్ష్యమన్నారు. దేశంలో 1.5కోట్ల మంది అధ్యాపకు లకు నైపుణ్యాలను పెంపొందిం చాలన్నారు. దేశ వ్యాప్తంగా 40 కోట్ల మంది విద్యార్థులు ఉన్నారన్నారు. భారత్‌ను గ్లోబల్ సూపర్ పవర్‌గా నిలిపే విద్య నేటి తరానికి అదించడం అవసరమన్నారు. కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, మాజీ వీసీలు ఆచార్య పి.జార్జి విక్టర్, జి.నాగేశ్వర రావు, ఆర్.సుదర్శన రావు, కె.రాంజీ తదితరులు పాల్గొన్నారు.

# క్లౌడ్ కంప్యూటింగ్ లో అపార అవకాశాలు



**ఏయూ న్యూస్, ఆగస్టు** : విజ్ఞాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ విద్యార్థుల కోసం ఇండియన్ సొసైటీ ఫర్ ట్రైనింగ్ అండ్ డెవలప్‌మెంట్ విశాఖపట్నం చాప్టర్(ఐఎస్ టీడీ) "అమెజాన్ వెబ్ సర్వీసెస్‌తో క్లౌడ్ కంప్యూటింగ్‌లో కెరియర్, అవకాశాలు" అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఐఎస్ టీడీ అనేది దాదాపు 40 నగరాల్లో ఉనికిని కలిగి ఉన్న జాతీయ వృత్తిపరమైన సంస్థ. 15000 మంది హెచ్ ఆర్ నిపుణులు సభ్యులుగా ఉన్నారు. ఈ సదస్సులో విశాఖపట్నం చాప్టర్ చైర్మన్ డాక్టర్ ఓఆర్ఎం రావు మాట్లాడుతూ విద్యార్థులు సాఫ్ట్ స్కిల్స్‌పై దృష్టి సారించాలని, వారి సాంకేతిక నైపుణ్యాలను పెంచుకోవాలని ఉద్ఘాటించారు. గౌరవ కార్యదర్శి డాక్టర్ హేమ యడవల్లి మాట్లాడుతూ విద్యార్థులకు, కార్పొరేట్ సంస్థలకు భవిష్యత్తులో అనేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. రిసోర్స్ పర్సన్, కార్పొరేట్ ట్రైనర్, ఎస్ ఆర్ కే సాఫ్ట్‌వేర్ కన్సల్టెన్సీ మేనేజింగ్ డైరెక్టర్ వి. శ్రీ కిరణ్ బాబు క్లౌడ్ కంప్యూటింగ్ అవసరాలు, విద్యార్థులకు అనేక ఉద్యోగ అవకాశాలను సృష్టించడం ద్వారా ప్రతి సంవత్సరం దాని మార్కెట్ పరిమాణం ఎలా పెరుగుతుందో వివరించారు. ప్రపంచవ్యాప్తంగా క్లౌడ్ ప్రొఫెషనల్స్‌కు ఉన్న డిమాండ్ గురించి కూడా ఆయన వివరించారు. కమిటీ సభ్యుడు సునీల్ పుప్పాల ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. ఈ కార్యక్రమానికి 250 మంది ఇంజనీరింగ్ విద్యార్థులు మరియు 40 మంది అధ్యాపకులు, సంస్థ సభ్యులు కూడా హాజర య్యారు. ఈ సెషన్‌ను విద్యార్థులు, అధ్యాపకులు మెచ్చుకున్నారు.

# లేడీస్ హాస్టల్లో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు





**ఏయూ న్యూస్, ఆగస్టు** : ఆంధ్రాయూనివర్సిటీ లేడీస్ హాస్టల్లో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. హాస్టల్ చీఫ్ వార్డెన్ డాక్టర్ పల్లవి జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేశారు. అనంతరం హాస్టల్‌లో సీనియర్ సిబ్బందిన ఘనంగా సత్కరించారు. హాస్టల్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

Chief Patron Prof. P.V.G.D. Prasada Reddy, Chief Editor Prof K.Samatha, Publisher Prof V. Krishna Mohan, Chief Advisor Prof James Stephen, Technical Adviser D.Sivakumar Reddy, Editorial Team Dr. Challa Rama Krishna, Prof. D.Lalitha Bhaskari, Dr. T.Vijaya Lakshmi, Mr. V.V.S.V Narasimham, Dr. Ch. Satyanarayana, Andhra University South Campus, Visakhapatnam, Andhra Pradesh, India, Pin: 530 003, Phone : 0891-284422